యూనిట్ 2

# 4. వాన



వెళ్లిందీ ఎండాకాలం
భగభగ మంటలు మండే కాలం
వచ్చిందీ వానాకాలం
వర్షాలూ కురిసే కాలం

చిటపట చిటపట చినుకులు కురియా
బొటబొట బొటబొట ధారలు కారా
చూరుల వెంబడి ధారలు కారా
బాలుర కెంతో ఆనందం ॥ వెళ్ళిందీ ॥

జలజల పారే నీటికాలువలో
పడవలగట్టి వదలంగా
చరచర చరచర పడవలు నడువా
అరయుట కెంతో ఆనందం. ॥ వెళ్ళిందీ ॥

– న్యాయపతి రాఘవరావు.
బడిబాట (బాలగేయాలు)

©SCERT
be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి?

(ఇ) వాన అంటే మీకు ఇష్టమా? ఎందుకు? వాన వస్తే మీరేం చేస్తారు?

(ఈ) వానలు కురవకపోతే ఏం జరుగుతుంది?

### II చదవండి



(అ) పాఠంలో కింది పదాలు ఎక్కడున్నాయో గుర్తించి వాటి చుట్టూ "◯" చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| వానాకాలం | ఎండాకాలం | చిటపట | జలజల | చరచర |
| పడవ | ధారలు కారా | మండే కాలం | చినుకులు | ఆనందం |

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి. వాటి గురించి మాట్లాడండి. చిత్రంలో వాటిని గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| వాన | జామ | తాత | కాకర |

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| టపాకాయ | కాగడా | తామర | టమాటా |

© SCERT not to be republished

(ఇ) కింది అక్షరాలమధ్య తేడాను గుర్తిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

| ా | ా |
|---|---|
| క | కా |
| గ | గా |
| చ | చా |
| జ | జా |
| ట | టా |
| డ | డా |
| త | తా |
| ద | దా |
| న | నా |
| ప | పా |

| ా | ా |
|---|---|
| బ | బా |
| మ | మా |
| య | యా |
| ర | రా |
| ల | లా |
| వ | వా |
| శ | శా |
| ష | షా |
| స | సా |
| హ | హా |

ఉదా: కాయ  కాకరకాయ చేదుగా ఉంటుంది.

(ఈ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాల మధ్యగల తేడాను గుర్తిస్తూ చదవండి.

కలం - కాలం  రమ - రామ

గద - గాలం  వరం - వారం

జడ - జామ  సవరం - సాగరం

నడక - నావ  హలం - హారం

తల - తాత  పదం - పాదం

క - ా - కా

'క' కు దీర్ఘం (ా) ఇస్తే 'కా' అని దీర్ఘంగా పలకాలి.



© SCERT not to be republished

(ఉ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| పాప | దారం | వాన | చామ | రాజా |
| తాత | మామ | తామర | నావ | లాలస |
| గాలం | కాయ | జాతర | పాయసం | వాత |
| బాల | జామ | పాతర | మానస | శారద |
| పాట | వారం | కాకర | యాతన | సాగరం |



పాట పాట ఏం పాట
పాట పాట వాన పాట
పాపా పాపా మా పాప
అందాల గారాల పాప

(ఊ) కింద ఇచ్చిన పదాలలో గీత గీసిన అక్షరాలను సరిచేసి చదవండి. రాయండి.

ఉదా: జమకాయ – జామకాయ

1. టపకాయ. . . . . . . . . . . . . . .
2. తతతల . . . . . . . . . . . . . . .
3. వనకలం. . . . . . . . . . . . . . .
4. సగరం . . . . . . . . . . . . . . .
5. ఎండకలం. . . . . . . . . . . . . . .



## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు "ా" చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | కా | | | | | | | | | | | | | | | | | | | | |

(ఆ) ఖాళీలను సరైన అక్షరాలతో పూరించండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| ___ ___ ర | ___ త | కాగ ___ | ట ___ కాయ |

© SCERT not to be republished

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| ___ మర | ట ___ టా | ___ మ | ___ న |

(ఇ) “ ి”, “ ా” అక్షరాలతో ఏర్పడే మనుషుల పేర్లు, ఊర్ల పేర్లు రాయండి.

ఉదా: శారద　　　　　　　ఉదా: బాసర

_______________　　_______________

_______________　　_______________

_______________　　_______________

_______________　　_______________

_______________　　_______________

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

మనం వాన పాట పాడగలం

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

జామ కావాలా? కాకరకాయ కావాలా?

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) మీరూ బొమ్మను గీయండి. బొమ్మ గురించి రాయండి.



(ఆ) కాగితంతో పడవ చేయండి. ఎలా తయారుచేయాలో చెప్పండి.

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) ఇతర భాషల్లోని వానపాటలను సేకరించండి. మీ మిత్రులతో కలిసి పాడండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠం చిత్రం గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని పదాలను, దీర్ఘాలను, అక్షరాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | దీర్ఘం ఉన్న అక్షరాలతో పదాలను తయారుచేయగలను. వాటిని చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | దీర్ఘం ఉన్న పదాలను, చిన్న చిన్న వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బొమ్మను గీసి, దాన్ని గురించి రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished